విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 13 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

జిల్లాలో ఇంటర్ ఫస్టియర్‌లో 54 శాతం ఉత్తీర్ణత

సెకండ్ ఇయర్‌లో 74 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత - ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో చివరి స్థానంలో నిలిచిన జిల్లా

విశాలాంధ్ర - చిత్తూరు: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో జిల్లా వెనుకబడింది. ఫస్ట్ ఇయర్ పరీక్ష ఫలితాల్లో 54 శాతం, సెకండ్ ఇయర్‌లో 74 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్త సాధించారు. శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసిన సంగతి తెలిసిందే. జిల్లాలో ఈసారి కూడా ప్రైవేట్ విద్యాసంస్థలదే పై చేయిగా నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరీక్షా ఫలితాల్లో చిత్తూరు జిల్లా ఇంటర్ మొదటి సంవత్సరంలో 54 శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో చివర స్థాయిలో నిలువగా, సెకండ్ ఇయర్‌లో 74 శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో 24 స్థానంలో జిల్లా నిలిచింది. ఏడాది మొదటి సంవత్సర పరీక్షకు 13183 విద్యార్థులు హాజరు కాగా అందులో 71 68 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సర పరీక్షలకు 11 450 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 8440 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఫలితాలలో బాలురు కన్నా బాలికలే ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ ఏడాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైతం కొంతవరకు ఫలితాలు ఆశాజనకంగా వచ్చాయి. మే 12 తేదీ నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలు మే 20వ తేది వరకు కొనసాగున్నాయి. ఈ పరీక్షలకు ఈనెల 15 నుంచి 22 తేదీలాగా ఫీజు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తక్షణమే రద్దుచేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : ఎన్‌డిఎ ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తక్షణమే రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ఎన్డీఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా శనివారం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు బిల్లు ముస్లింల సమస్య కాదని, అన్ని వర్గాల ఆస్తులను దోచుకొని బడా కార్పొరేట్‌లకు దోచిపెట్టే చర్య అని ఆరోపించారు. రాజ్యాంగానికి ప్రమాదం వాటిలిందని, తమ పార్టీ సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించిందని, ఈ దేశం ఒక కులానికొ, మతానికొ సంబంధించింది కాదన్నారు. రాజ్యాంగ ఆదేశా సూత్రాలను మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన చంద్రబాబు

2లో

వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర- చిత్తూరు: భారత రాజ్యాంగానికి విరుద్ధంగా వక్ఫ్ బోర్డ్ సవరణ సవరణ చట్టాన్ని తీసుకొస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ పార్టీ పిలుపుమేరకు శనివారం చిత్తూరు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిపిఐ,ముస్లిం ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి వి. సి.గోపీనాథ్, కే.మణి నాయకత్వం లో కొనసాగింది.ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చి భారతదేశంలో విభిన్న మతాలు విభిన్న జాతులు జీవిస్తున్నటువంటి దేశంలో మతాల మధ్య,రాష్ట్రాల మధ్య,ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని అతలాకుతలం చేయడానికి తమ ప్రభుత్వం అధికా రంలో ఉండడానికి మోడీ ప్రభుత్వం

2

నికితది పరువు హత్యే

హంతకురాలు తల్లే,

72 గంటల్లో ముద్దాయిని అరెస్ట్ చేసిన పోలీసులు

విశాలాంధ్ర - చంద్రగిరి: నరసింగాపురం గ్రామం గాండ్ల వీధిలో నివాసం ఉంటున్న చింతగుంట సుజాత పెద్ద కుమార్తె నికిత (16) ని హత్య చేసింది తల్లి సుజాతే అని 72 గంటల్లోనే పోలీసులు ముద్దాయిని అరెస్టు చేశారు. నికిత మృతిపై డి.ఎస్.పి బేతపూడి ప్రసాద్, సీఐ సుబ్బరామిరెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక సామాజిక వర్గానికి చెందిన చింతగుంట సుజాత పెద్ద కుమార్తె చింతకుంట నికిత అనుమానాస్పదంగా మృతి చెందినట్లు

2లో

జనసంద్రం...

తుంబురుతీర్థం

తీర్థ స్నానమాచరించిన 14,500పైగా భక్తులు

విశాలాంధ్ర -తిరుమల కల్చరల్ : తిరుమలలోని శేషాచల అడవుల్లో ప్రముఖ తీర్థంగా భాసిల్లుతున్న తుంబురు తీర్థ ముక్కోటిలో దాదాపు 14,500 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. ఏప్రిల్ 11న సుమారు 3,500 మంది, ఏప్రిల్ 12న 11వేల మంది భక్తులు తీర్థ స్నానం ఆచరించారు. టీటీడీ విస్తృత ఏర్పాట్లు

2

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తక్షణమే రద్దుచేయాలి

(మొదటి పేజీ తరువాయి) నాయుడు ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి పార్టీ ఎవరు కూడా మోదీ విధానాలను వ్యతిరేకించకపోవడం బాధాకరమన్నారు ముస్లిం ఆస్తుల్లో కాపాడే క్రమంలో ఏర్పాటు చేసిన వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు స్థానం కల్పించడం కేంద్ర ప్రభుత్వానికి మంచిదైతే హిందూ సంస్థలు దేవాలయాలు ఇతర అనేక సంస్థల్లో ముస్లింలకు క్రిస్టియన్లకు స్థానం కల్పిస్తారా అని ప్రశ్నించారు బిజెపి ప్రభుత్వం ముస్లింలను ఆర్థికంగా దెబ్బతీయడానికి వారి ఆస్తులను కార్పోరేట్లకు కట్టబెట్టడానికి పథకం ప్రకారం అర్ధరాత్రి రెండు గంటల తర్వాత బిల్లు సవరణ చట్టాన్ని తీసుకొచ్చారని తక్షణమే ఉపసంహరించుకోకపోతే సిపిఐ చూస్తూ ఊరుకోదని దేశవ్యాప్త ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు . ముస్లిం మత పెద్ద షఫీ ఖాదర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అన్ని రకాల మైనారిటీలను దెబ్బతీయడానికి పనిచేస్తుందని అందులో భాగంగానే మా తాతలు తండ్రులు తరతరాలుగా సంపాదించుకున్న ఆస్తులు పై కన్నేసి వాటిని మాకు దక్కనికుండా చేయాలనే కుట్రలో భాగంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చారని గతంలో కూడా ఎన్ఆర్సి సిఐఏ చట్టాలను తీసుకొని వచ్చి ముస్లింలను భయభ్రాంతులకు గురి చేసేటటువంటి మోడీకి త్వరలో తగిన గుణపాఠం చెప్తామని ఆయన హెచ్చరించారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈరోజు అన్ని నియోజకవర్గాల్లో, పట్టణాల్లో, గ్రామాల్లో సహితం ఆయా ప్రాంతాల్లో కలిసివచ్చే శక్తుల్ని కలుపుకొని ఈ యొక్క జీవో ను రద్దు చేయాలని కోరుతూ ఆందోళనలో జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీవోను ఉపసంహరించు కోవాలని చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారి డిమాండ్ చేశారు .అన్ని వ్యవస్థల ఆస్తుల్ని నరేంద్ర మోడీ, అమితాషా కలిసి గౌతమ్ అదానికి, ముకేశ్ అంబానీ లకు దోచిపెడుతూ... గుజరాత్ పెట్టుబడి దారులకు భారతదేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్ని తాకట్టు పెడుతుందని అందులో భాగంగానే కార్పోరేట్ల కోసమే కగార్ ఆపరేషన్ జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో క్రైస్తవుల ఆస్తుల్ని, హిందువుల ఆస్తుల్ని అన్ని దోచుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ వక్ఫ్ బోర్డ్ బిల్లు చట్టం అని వారు విమర్శించారు. ఈ కార్యక్రమం సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ అధ్యక్షతన జరిగింది ఇన్సాఫ్ నాయకులు అల్లాబక్షు ఈ కార్యక్రమాన్ని వందన సమర్పణ చేస్తూ ముగించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ,రాధాకృష్ణ ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి కే శివారెడ్డి ప్రజా సంఘాల నాయకులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి ఎన్ డి రవి ఎన్ శ్రీరాములు కే పై రాజా ఎం శివ గోవింద స్వామి కే పద్మనాభరెడ్డి మహేంద్ర , రాము ప్రమీల విజయ అలివేలు కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాన్ భాష, సిపిఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ముస్లిం సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు... తెలుగు కార్యకర్తలు ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు హోరెత్తించారు.

వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి: సిపిఐ

(మొదటి పేజీ తరువాయి) ప్రయత్నించడాన్ని తీవ్రంగా విమర్శించారు బిజెపి ఎన్నికల్లో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తాం, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తాం,రైతుల కు రెట్టింపు ఆదాయాన్ని కల్పిస్తాం, బ్యాంకులో నిలువున్న అవినీతి డబ్బులను వెలికి తీసి ఇంటికి 15 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తానని నిత్యవసర వస్తువుల ధరలను తగ్గిస్తాం ఇంకా ఎన్నో హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ముస్లింలకు నష్టం కలిగే నల్ల చట్టాన్ని తీసుకొచ్చి వక్ఫ్ ఆస్తులను ఆదాని,అంబానీలకు దోచిపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు ఇప్పటికైనా ముస్లింలకు నష్టం కలిగే వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు . ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ పార్టీ చిత్తూరు నగర కార్యదర్శి వి సి గోపీనాథ్,పార్టీ సీనియర్ నాయకులు కే.మణి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.ఆర్ముగం రెడ్డి,ఎం విజయ కుమార్, ఏ.జమీలాబి, బి. కుమారి,యస్ దేవయాని, పి. రఘు, హెచ్. బాలాజీ రావు, ప్రకాష్, రఫీ బి.మునస్వామి, ఇ. దేవిడ్, చాంద్ భాషా, మున్నా, బషీర్ తో పాటు ముస్లిం ఐక్యవేదిక కమిటీ నాయకులు షౌకత్ భాష, ఎస్ ఎం రషీద్, తౌఫిక్, కరీం,ముస్తఫా,మాలిక్ భాష, ఆ నవాజు, ఆశిష్,దాదా పీర్, ఉమర్ షరీఫ్, అన్సారి, మాలిక్ భాషా, అరుణ్ భాష, మహమ్మద్ హుస్సేన్, సిరాజుద్దీన్, బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తుంబురుతీర్థం

(మొదటి పేజీ తరువాయి) టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు అధికారులు తుంబురు తీర్థానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ ఉదయం 5 గంటల నుండి నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు భక్తులకు శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులు భోజనం చేసేందుకు వీలుగా అవసరమైన షెడ్లు, మార్గమధ్యంలో నిచ్చెనలు, తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, ఆస్తమా, స్థూల కాయం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారిని తీర్థానికి అనుమతించలేదు. పాప వినాశనం వద్ద పార్కింగ్ సమస్య కారణంగా భక్తులను ఆర్టీసీ బస్సులలో మాత్రమే అనుమతించారు. తుంబురు తీర్థానికి అటవీ మార్గంలో వెళ్ళే సమయంలో భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రేడియో మరియు బ్రాడ్‌కాస్టింగ్ విభాగం ఆధ్వర్యంలో నిరంతరాయంగా ప్రకటనలు చేశారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తుంబురు తీర్థం, పాపవినాశనం వద్ద పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తూ అదనపు సిబ్బందిని నియమించారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు సేవలందించేందుకు అంబులెన్స్‌లను, పారామెడికల్ సిబ్బందిని అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు. మరోవైపు టీటీడీ భద్రతా విభాగం, పోలీసులు, అటవీశాఖ సిబ్బంది కలసి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ల టీటీడీ కల్పించిన అన్నప్రసాదాలు, తాగునీరు, ఇతర ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.టీటీడీ చేసిన ఏర్పాట్లను డిప్యూటీ ఈవో రాజేంద్ర, వీజీవో సురేంద్ర, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మధుసూదన్, వైద్య అధికారి డాక్టర్ కుసుమ కుమారి, తదితరులు పర్యవేక్షించారు.

విధినిర్వహణలో తోటి ఉపాధ్యాయులకు ఆదర్శం

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలంలోని కొళతూరు ఎం పి యు పి పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులు గా విద్యార్ని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి. సర్వజనహితం, ఔదార్యం, అచంచలమైన, ఆత్మవిశ్వాసంతో, దీక్షాదక్షతతో, నిరంతరం విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసి తోటి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయంగా నిలిచారు. ప్రధానోపాధ్యాయులు గురువులు నగేష్ కి శాలువతో సత్కరించిన మన సునీల్ రెడ్డిఈ కార్యక్రమంలో యువనేత సునీల్ రెడ్డి మాట్లాడుతూ గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః అంటూ మనిషి ప్రతి అడుగులోనూ, ప్రతి క్షణంలోనూ అతను ఏదో కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు అతడు నేర్చుకొనే ప్రతి అంశం వెనుక గుప్తంగా ఒక గురువు దాక్కునే ఉంటాడు కానీ ఆ గురువుని మనమందరం ప్రత్యక్షంగా చూడగలిగేది తరగతి గదిలో విద్యానభ్యసించినప్పుడే. ప్రతి విద్యార్థి గురువును దైవంగా భావించాలని అలాగే ఏదైనా విజయం సాధించాలంటే చదువు ఒక్కటే మార్గమని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా బాగా చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరారు. పాఠశాల చైర్మన్ కృష్ణమూర్తి మరియు అక్కడి సిబ్బంది కొద్ది రోజుల క్రితం పాఠశాలకు ఒక స్పీకర్ కావాలని కోరగా వారు కోరిన విధముగా ఈరోజు నేటి కాలానికి అనుగుణంగా ఒక స్పీకర్ మరియు రెండు మైక్ లు పాఠశాలకు గౌరవనీయులు ఎం.సునీల్ రెడ్డి వితరణగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నారాయణ చైర్మన్ కృష్ణమూర్తి వెంకటాచలపతి డిష్ సుబ్రమణ్యం శ్రీరాములు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

పరువు హత్యే

(మొదటి పేజీ తరువాయి) ఆ గ్రామ వీఆర్వో ఎం.అశోక్ ఈ నెల 9వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, డి.ఎస్.పి బేతపూడి ప్రసాద్‌ల సూచనల మేరకు దర్యాప్తును వేగవంతం చేశారు. సీఐ పి.సుబ్బరామిరెడ్డి తన దర్యాప్తులో విచారించిన సాక్షుల కథనం మేరకు మరణించిన నికిత తల్లి పై అనేక అనుమానాలు రావడంతో ఈ దిశగా దర్యాప్తును వేగవంతం చేశారు. సుజాత కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారని, న్యూస్ పేపర్లో కథనాలు వస్తున్నాయని ఏమి చేయాలో తెలియని స్థితిలో సుజాత 12వ తేదీన గ్రామ పెద్ద సక్కూరు ధనంజయ రెడ్డి ముందు లొంగిపోయింది. తన కుమార్తె కులం తక్కువ వ్యక్తిని ప్రేమించిందని, ఎంత చెప్పినా తన మనసు మార్చుకోకపోగా తాను ప్రేమించిన అజయ్‌నే పెళ్లి చేసుకోవాలని పట్టు పట్టడంతో తన కుమార్తె తాను ప్రేమించిన కులం తక్కువ వ్యక్తి అజయ్‌తో ఎక్కడ వెళ్లిపోతుందోనన్న అనుమానం, సమాజంలో తమ కుటుంబ పరువు పోతుందనే భయంతో ఈనెల 4వ తేదీ సుజాత, నికితను తన రెండు చేతులతో ముక్కు మరియు నోరు గట్టిగా అదిమి చంపినట్లు తరువాత తన మరణాన్ని సాధారణ మరణంగా చిత్రీకరించటానికి అనేక నాటకాలు వేసినప్పటికీ విషయం బయటపడి ఒప్పుకుంది. సుజాతను పోలీస్ స్టేషన్ లోనే అరెస్టు చేసి తన నుండి రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై అనిత, ఐడి పార్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో తిరుపతి రామ్ అకాడమీ విజయభేరి

తిరుపతి రామ్ అకాడమీ డైరెక్టర్ మధుసూదన్ వెల్లడి

విశాలాంధ్ర-తిరుపతి : ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో తిరుపతి రామ్ అకాడమీ విద్యార్థులు విజయభేరి మోగించారని అకాడమీ డైరెక్టర్ మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని ఆయన అభినందించారు. ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. రామ్ అకాడమీ ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా, విద్యార్థి కేంద్రీకృత అభ్యాసము, సీనియర్ అధ్యాపకులచే విద్యాబోధన అనుసరించి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ జూనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో కీర్తన 947, జాస్మిన్ 929, హర్షవర్ధన్ 927, ప్రీతి 925, ప్రణమ్య 920, చరణ్ కార్తికేయ 899, మనోజ్ 888, గిరి ప్రశాంత్, లయ వర్ధన్, రోజా, మహేష్, మానస, పూజిత, మీరా తదితర విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారన్నారు. సీనియర్ ఇంటర్లో 98 శాతం, జూనియర్ ఇంటర్లో 94 శాతంఉత్తీర్ణులైనట్టు తెలిపారు. ఎప్పటిలాగా సాధారణ విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లుగా చైర్మన్ వైబీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అధ్యాపక అధ్యాపకేతర బృందానికి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జూనియర్ సీనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ తో పాటు జూనియర్ ఇంటర్ ఎంఈసీ, సీఈసీ గ్రూపులను ప్రవేశపెడుతున్నట్లు, అడ్మిషన్లకు సంప్రదించవచ్చని డైరెక్టర్ మధుసూదన్ తెలిపారు.

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో మండల టాపర్‌గా ప్రభుత్వ జూనియర్ కళాశాల

విశాలాంధ్ర - సత్యవేడు: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మండల టాపరుగా సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల నిలిచింది. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థి లక్ష్మీ ప్రసాద్ మండల టాపర్గా నిలిచారు. విద్యార్థి ఏపీసి గ్రూపులో 1000 మార్కులు గాను 981 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచినట్టు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో 98 శాతం ఉత్తీర్ణత సాధించారు.77 మంది గాను 76 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో భాగంగా బైపీసీలో హరిప్రియ 1000 మార్కులు గాను 909 మార్కులు, సీఈసీ గ్రూపులో అనుష్క 799,హెచ్సిలో 813 మార్కులను సాధించారు.మొదటి సంవత్సరం ఇంటర్లో 61 శాతం ఉత్తీర్ణులయ్యారు.77 మంది పరీక్షలు రాయగా 47 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో మొదటి స్థానంలో లోహిత 470 మార్కు లు కాను 452, బైపీసీలో దివ్యవర్షిని 410 మార్కులు, సీఈసీలో ధనలక్ష్మి 308,హెచ్సిలో అభినేష్ 296 మార్కులు సాధించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశా లలో వందకు వందశాతం ఉత్తీర్ణులయ్యారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో విద్యార్థి కీర్తి 470 మార్కులు గాను 448 మారు కులు, బైపీసీలో శ్రావణి 420 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు.సీని యర్ ఇంటర్మీడియట్లో ఎంపీసీ గ్రూపులో హేమాని 1000 మార్కులు గాను 978, బైపీసీ గ్రూపులో హర్షిత 976 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు.అలాగే బాబు జూనియర్ కళాశాలలో కళాశాల టాపర్గా అశ్విత 1000 మార్కులు గాను 975 మార్పులు సాధించి అగ్రస్థానంలో నిలిచినట్టు కరస్పాండెంట్ పరంధాం పేర్కొన్నారు. ఫస్ట్ ఇయర్ టాపర్లుగా ఎంపీసీ గ్రూపులో భూమిక 456 మార్కులు,సిఇసి గ్రూపులో రషీదా 500 మార్కులు గాను 456 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపు సంబంధించి 1000 మార్కులు గాను 972మార్కులు సాధించి విద్యార్థిని హేమలత మొదటి స్థానంలో నిలవగా,968 మార్కులతో కిషోర్,మనస్విని ద్వితీయ స్థానంలో నిలిచారు.బైపిసి గ్రూపులో 975 మార్కులు సాధించిన విద్యార్థిని అశ్విత మొదటి స్థానంలో నిలవగా,958 మార్కులు సాధించి మనీషా రెండవ స్థానంలో,953 మార్కులతో జయలక్ష్మి తృతీయ స్థానంలో నిలిచారు.సిఈసి గ్రూపులో 894 మార్కులు సాధించిన రేవతి మొదటి స్థానంలో నిలవగా,883 మార్కులతో లయ రెండవ స్థానంలో ఎంఇసి గ్రూపు నందు అక్షయ 910 మార్కులతో ప్రథమ స్థానం లోను, హేమప్రియ 898 మార్కులతో మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.అలాగే మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో 456 మార్కులతో భూమిక మొదటి స్థానంలో, 441 మార్కులతో చక్రిత,ఫస్ట్ ఇయర్ సిఇసి గ్రూపు నందు రషీదా 456మార్కులతో ప్రథమ స్థానం,మదీనా 450 ద్వితీయ స్థానం సాధించారు.ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల కరస్పాం డెంట్ పరందాం,అధ్యాపకులు భాస్కర్,పళని ,ఈశ్వర్ ,ప్ర సన్నకుమార్,అయులు,అపర్ణ,సూర్య, భానుప్రియ, దీపా,ప్రియాంక, సుకన్య,యామిని మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో కన్నెమడుగు వేదశ్రీ ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ వారు శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంజీఎం కళాశాలలో చదివిన కన్నెమడుగు వేదశ్రీ విశేష ప్రతిభ కనబరచింది. ఈ విద్యార్థిని ఎంపీసీ విభాగంలో 965 మార్కులు సాధించింది. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెకు చెందిన కన్నెమడుగు దేవేంద్ర, పద్మావతి దంపతుల కుమార్తె ఈ బాలిక. వేదశ్రీ ప్రాథమిక దశ నుంచి చదువులో మంచి ప్రతిభ కనబరుస్తూ వస్తోంది. ఎంసెట్ లో మంచి ర్యాంకు సాధించి... భవిష్యత్తులో ఇంజనీర్ కావాలన్నదే తన ఆశయమని కన్నెమడుగు వేదశ్రీ చెబుతోంది. ఇంటర్ లో మంచి మార్కులు సాధించిన వేదశ్రీని ఎంజీఎం కళాశాల డైరెక్టరు గుడ్లూరు మయూర్, అధ్యాపకులతో పాటు పలువురు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో విజయం విద్యార్థుల జయకేతనం

విశాలాంధ్ర-చిత్తూరు: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో విజయం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు విజయం విద్యా సంస్థల అధినేత తేజోమూర్తి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో గగన సాయి 986, గాయత్రి 983 మార్కులు సాధించారని. ప్రథమ సంవత్సరంలో వేణి 465, రాజశ్రీ 464 మార్కులు సాధించగా, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 67 మంది 950 మార్కులు పైగా సాధించారని, ప్రథమ సంవత్సరంలో 64 మంది 450 మార్కులకు పైగా సాధించారని తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించింది.

ఇంటర్ లో దేరంగుల బృహతి ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ వారు శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో దేరంగుల బృహతి విశేష ప్రతిభ కనబరచింది. ప్రథమ సంవత్సర బైపీసీ విభాగంలో బృహతి 428 మార్కులు సాధించింది. శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో గల విశ్వభారరతి ఇంగ్లీషు మీడియం పాఠశాల నిర్వాహకులు దేరంగుల శ్రీధర్, శోభ కుమార్తె ఈ బాలిక. బృహతి విజయవాడలో చదువుతోంది. డాక్టర్ కావాలన్నదే తన లక్ష్యమని ఆమె చెబుతోంది. ఉత్తమ మార్కులు సాధించిన బృహతిని పలువురు అభినందించారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే, వైస్ ఎంపీపీల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వి. కోట: స్థానిక మాజీ ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ, అలాగే స్థానిక వైస్ ఎంపీపీ డా, ఏ. కే. తమీం ఖాన్ లు పుట్టిన న రేజు వేడుకలను శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో స్థానిక ఎంపిపి మండల పార్టీ అధ్యక్షుడు యువరాజ్, రాష్ట్ర కార్యదర్శి పిన్. నాగరాజులు కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఆశ్రమంలోని పిల్లలకు బియ్యం నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా నాయకులు, కార్యకర్తలు మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆశయాల కోసం పోరాడాలని అన్నారు. కూటమి ప్రభుత్వం లో వైకాపా నాయకులకు కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా కాపాడుకుంటామని ఏ ఆపదా రాకుండా ముందుండి పార్టీ కోసం పని చేసే వారిని ఆదుకుంటామని ఆ పార్టీ మాజి రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు అన్నారు. కూటమి ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం పోయిందని రాబోయ్యేది మళ్లీ వైకాపా ప్రభుత్వమే అని జగన్మోహన్ రెడ్డి చల్లని పాలనలో మనం మళ్ళి అన్ని సంక్షేమ పథకాలు అందుకుంటామని మండల పార్టీ కన్వీనర్, ఎంపీపీ యువరాజ్ అన్నారు. కార్యక్రమంలో భారీగా వైకాపా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యున్నత ఫలితాలు సాధిస్తున్న ఏకైక కళాశాల శ్రీ లక్ష్మీనరసింహ

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కార్వేటి నగరం చెందిన శ్రీ లక్ష్మీనరసింహ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఈ ఫలితాలను ఉద్దేశించి కళాశాల డైరెక్టర్ ఏ దిలీప్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని అలాగే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఇందులో భాగంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో మొదటి ర్యాంకు సాధించిన సి ఢిల్లీ ఐశ్వర్యకు 1000 మార్కులు కాను 977 మార్కులుతో మొదటి ర్యాంకును సాధించారు. అదేవిధంగా పి దిలీప్ కుమార్ 1000 మార్కులు గాను 974 మార్కులు తో ద్వితీయ ర్యాంకు సాధించారు. అలాగే వేయి మార్కులు కాను 968 మార్కులు సాధించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో పి భవిత శ్రీ 470 మార్కులు గాను 452 మార్కులతో మొదట ర్యాంక్ సాధించారు. అలాగే ఢిల్లీషా 470 మార్కులు గాను 445 మార్కుల తో రెండవ ర్యాంకు సాధించారు. అలాగే 440 మార్కులు గాను 393 మార్కులు తో తృతీయ ర్యాంకు సాధించారు .

ప్రభుత్వ కళాశాల, వాణి కళాశాల ఫలితాలు

విశాలాంధ్ర - వి. కోట: శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని వాణి జూనియర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసిలో దర్శిని 982/1000 బైపీసిలో అంకిత 983/1000,సిసి లో నాజీఉల్లా 940/1000సాధించారు. అలాగే ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపీసిలో మొనిషా, జె. లీపిక 451/470,బైపీసిలో మునీరా 435/440 స్టేట్ 3 ర్యాంక్, సిఇసిలో హారిక 487/500 స్టేట్ రెండవ ర్యాంక్ , నిజముద్దీన్ 484/500 మార్కులు సాధించారు. విద్యార్థులకు కళాశాల చైర్మన్ డి. ఆర్. బాలాగురునాథ్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలపగా ప్రభుత్వ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసి లో మమత922, బైపీసిలో ప్రజిత్ కే రాయి 831,సిఇసిలో హేమలత 875,ఉర్దూ మాధ్యమంలో ఐమాన్ 866 మార్కులు సాధించగా మొదటి సంవత్సరం లో ఎంపీసీలో మమత 443,బైపీసిలో వనిత 389,సిసిలో తస్మియా బాను 485 మార్కులు సాధించగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ రెడ్డి అభినందించారు.

సెలవు ఉన్నా రిజిస్ట్రేషన్‌లు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ వ్యవస్థలకు రెండో శనివారం సెలవు ఇచ్చినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సబ్ రిజిస్టర్లకు మినహాయింపు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా పుంగనూరు సబ్ రిజిస్టర్ ఆఫీసులో శని వారం రోజున 12 రిజిస్ట్రేషన్లు ఒక మ్యారేజ్ రిజిస్ట్రేషన్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి చలానా రూపంలో నాలుగు లక్షల 60 వేల 81 రూపాయి ప్రభుత్వ ఖజానాకు ఆదా యం చేకూరుందని ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ అహ్మద్ భాష మీడియాకు తెలియజేశారు.

ప్రజల సమస్యల పరిష్కారంలో జనసైనికులు ముందుండాలి
- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి : జనసేన పార్టీ 18వ డివిజన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ఉదయం ప్రారంభించారు. 18వ డివిజన్ జనసేన అధ్యక్షులు ఉదయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయం ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్ లోనూ త్వరలో జనసేన పార్టీ ఆఫీసులను ప్రారంభిస్తామన్నారు. జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడమే కాకుండా ప్రజా సమస్యలను త్వరితిగతిన పరిష్కరించేందుకు పార్టీ కార్యాలయాలు దోహదం చేస్తాయని ఆయన చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జనసైనికులు ముందుండాలని ఆయన కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జనసేన వారధిగా సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరక్టర్ అయ్యంగార్ బాలసుబ్రమణ్యం, కార్పొరేటర్ ఎస్కే బాబు, రాజా రెడ్డి, జానకి రామి రెడ్డి, మురళీ, ధన, ప్రభాకర్, కెఎంకే లోకేష్, వూసా మాధవరావు, రాజేష్ ఆచ్చారి, బాబ్జీ, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, ఆముదాల వెంకటేష్, అక్బర్, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

14, 15 తేదీలలో దేవుని వెల్లంపల్లి స్వామి వారి తిరునాళ్ళ

విశాలాంధ్ర-గూడూరు: దక్కిలి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దేవుని వెల్లంపల్లిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ స్థంబాలగిరిశ్వర స్వామి తిరునాళ్ళ మహోత్సవం ఈనెల 14, 15 తేదీలలో దిగ్విజయంగా జరిగేందుకు, భక్తులకు ఎటువంటి లోటుపాట్లు కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా కార్యక్రమాన్ని జరిపేందుకు ఎంఎల్ఏ కురుగొండ్ల రామకృష్ణ అధికారులతో సమన్వయ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్, దేవాలయ అధికారులతో చెయ్యవలసిన కార్యక్రమాలపై సమీక్షించడం జరిగింది.

తిరుపతి ఎన్.ఆర్.ఐ. విజయకేతనం

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో తిరుపతి ఎన్ఆర్ ఐ జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ విజయాలు సాధించడానికి కారకులైన అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని, విద్యార్థుల తల్లిదండ్రులను ఎన్.ఆర్.ఐ. విద్యాసంస్థల ఛైర్మన్ ఆలపాటి రవీంద్ర, సెక్రెటరీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్ కల్లూరి భాస్కరరావు అభినందనలు తెలియజేశారు. అద్భుత ఫలితాలు సాధించిన మా విద్యార్థులు జూనియర్ ఎంపిసి కె.నందిని 465/470, కె.సోఫియా 464/470,కె. కీర్తన 464/470, జె.లిఖిత 464/470, 460 మార్కులకుపైగా సాధించిన విద్యార్థులు 18 మంది. జూనియర్ బైపిసిలో ఏ.అపర్ణ 435/440, ఎస్.అపర్ణ 431/440, ఎం.ప్రణీత 431/440, 430 మార్కులకుపైగా సాధించిన విద్యార్థులు 6 మంది సాధించారని తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఓంశ్రీ సాయిరాం వృద్ధాశ్రమం నందు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలుగా మెదనూరు సురేష్ రెడ్డి, శాంతి దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రతి నెల రెండోవ శనివారం క్రమం తప్పకుండా వృద్ధాశ్రమంలో తమ సంస్థ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దాతల సహకారం మరువ లేనిదన్నారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పధాన్ని అలవరచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీనివాసులు, రాము, కె.ఆర్.ఎం, కుమార్ నాయుడు, శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున, పెంచలయ్య, ముని ప్రసాద్, కృష్ణ రెడ్డి, యశ్వంత్, వాకాటి శ్రీనివాసులు, నాగేంద్ర, నిర్వాహకులు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర-చిల్లకూరు: కలవకొండ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారికి శని వారం ఆలయ రూప కర్త యరటపల్లి జానకి రామిరెడ్డి, ఇవో రవిక్రిష్ణల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు, రామయ్య నాయుడు, సభ్యులు, టీడీపీ నాయకులు నెలటూరు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్సీ మేరిగ మురళీ డిమాండ్

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ విపరీతంగా జరుగుతుందని చెన్నూరు వద్ద ఎటువంటి అనుమతులు లేకుం డా పాత మైనింగ్ కాగితాలను పెట్టుకొని నిరంతరాయంగా మైనింగ్ చేస్తున్నారని అధికారుల వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ మేరీగ మురళి డిమాండ్ చేశారు. గూడూరు మండలం చెన్నూరు గ్రామంలో అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని దాన్ని పరిశీలనకు ఎమ్మెల్సీ మేరీగ మురళి, వైసీపీ నాయకులు సనత్ నగర్‌లోని ఆయన నివాసం నుండి బయలుదేరారు. వీరిని పోలీసులు అడ్డుకున్నారు. శాంతి భద్రతలకు విగాథం కలుగుతుందని ఎమ్మెల్సీకి నోటీసులు అందజేశారు. ఎమ్మెల్సీగా మైనింగ్ పరిశీలనకు నేను వెళ్లకూడదా అని మేరిగా మురళి పోలీసులను ప్రశ్నించారు. పోలీసులను ఇంటి చుట్టూ మోహరించడంతో ఎమ్మెల్సీ నివాసంలోనే ఉండిపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరీగా మురళి మాట్లాడుతూ నియోజకవర్గం లో క్వార్ట్ అక్రమమైన విపరీతంగా జరుగుతుందని చెన్నూరు గ్రామం వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రింబవళ్లు మైనింగ్ చేస్తున్నారని అన్నారు .దీన్ని పరిశీలించేం దుకు వెళుతున్న మమ్మల్ని అడ్డుకున్నారని సబ్ కలెక్టర్ డి.ఎస్.పి కి వినతి పత్రాలు అందిస్తున్నామని ఇప్పటికైనా అధికారులు అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి, గురవయ్య, సునీల్ రెడ్డి, వాసు, సుభాన్, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో వంశీ విద్యార్థుల విజయ దుంధుభి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ వారు శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో వంశీ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుంధుభి మోగించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో జి.కృష్ణప్రియ 988, కె. శివ 987, యం.సంజన 983, కె. మునికోమల 983, బి.ఆకాష్982, సి.సంధ్య 980... బైపీసీ విభాగంలో కె. పూజిత 939, వై. నిఖిల్ 911, ఎన్. అభిరామి 903... సీఈసీ విభాగంలో ఎస్.కే.ఆసిఫా 945, ఎమ్.బి వర్ష 917, బి.రీనా 907 మార్కులు సాధిచారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీ విభాగంలో డి.విష్ణువర్ధన్ 464, యమ్.మునిరేంద్ర 464, వి.మునిశాంతిప్రియ 463, కె.కుమార్ 462, కె.హర్షిత 461, ఆర్. కావ్యశ్రీ 461... బైపీసీ విభాగంలో కె. శాయి సుజయ 431, వి.బాలావి 428, బి. గ్రీష్మ 423... సీఈసీ విభాగంలో పి. రేష్మ460, ఎమ్.బి నవ్య 459, కె. ధనిష దర్శిని 430 మార్కులు సాధించారు. ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ టి. రవీంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్ శర్మ, అధ్యాపకులు అభినందించారు.

మండలంలో ఫస్ట్... రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు సాధించిన లోధీ నేహా అలీ ఖాన్

విశాలాంధ్ర-వి.కోట: రాష్ట్ర వ్యాప్తంగా శనివారం వెలు వడిన ఇంటర్మీడియట్ పరీ క్షల ఫలితాలలో స్థానిక విద్యానికేతన్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించగా ఎంపీపీ మొదటి సంవత్సరం ఫలితాల్లో లోధీ నేహా అలీ ఖాన్ 463/470 మార్కులు సాధించి మండలంలో మొదటి ర్యాంకు రాష్ట్ర వ్యాప్తంగా 5వ ర్యాంకు సాధించింది. కళాశాలలో మొదటి సంవత్సరం బైపీసిలో ఆయిషా 434/440 రిజ్వానా 426/440 సిఇసిలో ఫౌజియా 477/500 నవ్యశ్రీ 476/500 అలాగే ద్వితీయ సంవత్సరం బైపీసిలో సానియా 986/1000 భావన 980/1000 ఎంపీసిలో యష్మిత 980/1000 జీవన 976/1000 మార్కు లతో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించగా విద్యా నికేతన్ కళాశాల మరో సారి మండలంలో ఉత్తమ ఫలితాల్లో ముందుకు దూసుకు పోతోంది. కాగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కళాశాల కరస్పాండెంట్లు ఎస్. ఆర్.దామోదర్‌రెడ్డి, పి.సతీష్ కుమార్, సి.వి.గణేష్ రెడ్డి, ఎ.ఎస్.పురుషోత్తం రెడ్డి, హర్షవర్ధన్, అడ్మిని స్ట్రేషన్ డైరెక్టర్ రత్నం, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందిస్తాం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పది, ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు ప్రోత్సహక నగదు అందజేస్తామని బిజెపి మండల అధ్యక్షుడు బోడిరెడ్డి అశోక్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన మండల స్థాయి విద్యార్థినీ విద్యార్థుల్లో ఒకరికి పదివేల రూపాయలు, చవటగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ స్థానంలో మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థుల్లో ఒకరికి పదివేల రూపాయలను ప్రోత్సాహ నగదును అందించనున్నట్లు వెల్లడించారు. ఈ నగదును భారతీ జనతా పార్టీ మండల కోశాధి కారి సవిరెడ్డి మురళి ఆర్థిక సహాయంగా ఇస్తున్నారని తెలిపారు. ఈ నగదును పదవ తరగతి విద్యార్థికి వెదురుకుప్పం మండల విద్యాశాఖ ద్వారా, అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థికి చవటగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా అందిస్తామని ఆయన తెలియజేశారు. మండల స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన వారిని ప్రోత్సహించడంలో భాగంగానే నగదు అందిస్తున్నామన్నారు.

ఇంటర్‌లో ఫలితాల్లో సత్తాచాటిన మదర్ థెరిసా విద్యార్థులు

విశాలాంధ్ర-గంగవరం: ఇంటర్ పరీక్షల ఫలితాల్లో మదర్ థెరిసా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కోరస్పాండెంట్ రవీంద్ర బాబు తెలిపారు. శనివారం విడుదలైన ఫలితాల్లో ఎంపీసీలో సాయిబృంద 1000 మార్కులకు గాను 990 మార్కులు, బైపీసీలో ధనలక్ష్మి 1000 మార్కులకు గాను 979, ఎంఈ సీలో గౌసెయా బాను 1000 మార్కులకు గాను 979 మార్కులు హనీయా ఫాతిమా సీఈసీలో 1000మార్కులకు గాను 957మార్కులు మొదటి సంవ్సర ఫలితాల్లో హరిత 470 మార్కులకు గాను 466 మార్కులు బైపీసీ వహీదా సార 440 మార్కులకు గాను 432మార్కులు ఎంఈసీలో నిర్మల సందర 500 మార్కులకు గాను 487 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్లు కరెస్పాండెంట్ రవీంద్ర బాబు తెలిపారు. ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం రాజేంద్ర రెడ్డి, చైర్మన్ సునీల్ అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ఇంటర్‌లో సత్తా చాటిన పిఎస్ఎన్ వివేకానంద జూనియర్ కాలేజ్

విశాలాంధ్ర-చిత్తూరు: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో చిత్తూరులోని పిఎస్ఎన్ వివేకానంద జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటినట్లు కళాశాల అధినేత సత్యనారాయణ తెలిపారు. ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో నికిత 990, సహిత, వాసవి, 989 మార్కులు సాధించగా, 28 మంది విద్యార్థులు 980 మార్కులు పైగా సాధించి చిత్తూర్ నగరంలో అరుదైన రికార్డును సృష్టించినట్లు తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరం బైపీసీలో రష్మా 960, జ్యోతిక 949 మార్కులు సాధించారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో జహీత రాజ్ 466, రవలిక 465 మార్కు సాధించగా 26 మంది విద్యార్థులు 450 పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు శెట్టి ఇతర అధ్యాపకులు అభినందించారు.

గంగవరంలో మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గంగవరం: మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి మరియు మండల నాయకులు ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మోహనరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రహ్లాద చంద్రప్ప శ్రీరాములు రెడ్డి గిరిరాజ రెడ్డి వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఇంటర్ ఉత్తీర్ణత శాతం హర్షనీయం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కమ్మనపల్లి సమీపంలో గల కేజీబీవీ స్కూల్లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం హర్షించ తగినదని కొందరు అభిప్రాయపడుతున్నారు. డ్రాప్ అవుట్ పిల్లల్ని కూడా ప్రైవేటు స్కూల్ లకు దీటుగా మంచి మార్కులు తెచ్చే విధంగా తీర్చిదిద్దినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. కేజీబీవీలో బైపిసి గ్రూపు సెకండ్ ఇయర్ లో ఎన్ స్వప్న కు 1000 మార్కులకు గాను 917 మార్కులు వచ్చాయి. సెకండ్ ఇయర్ బైపీసీలో ఎస్ సిద్దికా 440 మార్కులకు 400 మార్కులు సాధించారు. కాలేజీ నందు సీనియర్ ఇంటర్ 90 శాతం జూనియర్ ఇంటర్ వారు 83 శాతం ఉత్తీర్ణత సాధించినరని బైరెడ్డిపల్లి కేజీబీవీ, ఎస్ ఓ స్వరూప తెలియజేశారు.

ఇంటర్ ఫలితాల్లో విక్రమ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ వారు శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో విక్రమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో ఎం.పావని 988, వై.గుణవర్ధన 988, పి.రాఘవసాయి 983... బైపీసీ విభాగంలో ఏ.భువన్ వెంకట్ 960, సీఈసీ విభాగంలో ఆర్.మోహిత్ జైన్ 945, ఎంఈసీ విభాగంలో ఏ.స్నేహ జైన్ 896 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో వి.చందు 463, కె.తనూజశ్రీ 463, ఎంఈసీలో ఆర్.దక్షి 490, సీఈసీలో ఎస్కే హలీమా 484 మార్కులు సాధించారు. ఈ విద్యార్థులను కళాశాల డైరెక్టరు డాక్టర్ జి.చంద్రశేఖర్, కరస్పాండెంట్ కె.మునలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.

జూనియర్ ఇంటర్ ఫలితాల్లో
సాయి విద్యానికేతన్ గూడూరు డివిజన్ ఫస్ట్

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలకేంద్రం చిల్లకూరులో ప్రారంభించిన మొదటి సంవత్సరం లోనే జూనియర్ ఇంటర్ ఫలితాలలో గూడూరు డివిజన్ లోనే ప్రథమ స్థానంలో నిలబడటం ఎంతో ఆనందంగా ఉందని సాయివిద్యానికేతన్ విద్యాసంస్థల ఛైర్మన్ బి. వెంకటేశ్వర్లు శనివారం కళాశాలలో ప్రకటించారు. తమ కళాశాల విద్యార్థినికే. గాయత్రి 470 మార్కులకు 465 మార్కులను సాధించి గూడూరు డివిజన్ లో ప్రథమురాలుగా నిలిచింది అని తెలిపారు. సిహెచ్. మౌనిష 464 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలబడటం గర్వంగా ఉందని అన్నారు. తమ కళాశాల విద్యార్థులు 12 మంది 450 కి పైగా మార్కులు సాదించారని చెప్పారు. విద్యార్థులను మరియు అధ్యాపక సిబ్బందిని అభినందించారు. యండి నరేంద్ర రెడ్డి, అడ్మిన్ డైరెక్టర్ డి.బాబురెడ్డి, ప్రిన్సిపాల్ ఎ.మునిశేఖర్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఆనందోత్సాహాలమధ్య ఛైర్మన్‌కు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

సత్తాచాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు
టావర్స్ పి.అపర్ణ 982, టి.సంజన 461

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభా పాటవాలతో అత్యుత్తమ ఫలితాలను సాధించి సత్తా చాటుకున్నారు. బాలికలు అన్ని రంగాలలో విశేషంగా రాణించాలనే మేధావుల ఆలోచనలకు ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి మరింత పదును పెట్టడం ద్వారా బాలికల ప్రతిభ తోడుకావడంతో స్వప్నాన్ని సాకారం చేసుకున్నారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో టావర్స్ గా నిలిచిన విద్యార్థినుల వివరాలను ప్రిన్సిపాల్ ఈ మేరకు వెల్లడిస్తూ తన హర్షాన్ని వ్యక్తం చేశారు. ఎస్.అపర్ణ 982/1000 ఎంపిసి జిల్లా టాపర్‌గా, టి.మధుమతి 971 బైపిసి, జి.మనస్విని 954 సిఈసి, బి.భారతి 931 సిజిటీ, బి.హేమావతి 942 ఏ,ఓ, జి.వర్ష 966 ఎన్‌డి ఎంపిహెచ్‌డబ్ల్యు మార్కులతో సెకండియ్యర్ టాపర్స్‌గా నిలిచి శుభాకాంక్షలు అందుకున్నారు. అదేవిధంగా ఫస్ట్ ఇయ్యర్ ఫలితాలలో కె.ధనలక్ష్మి 431/440 బైపిసి జిల్లా టాపర్గా, టి.సంజన 461/470 ఎంపిసి జిల్లా బావర్గా, ఆర్. అనుప్రియ 442/500 సిఈసి, జి.మునిరమ్యశ్రీ 472/500 సిజిటి జిల్లా టావర్గా. ఎన్. అనూప 489/500 ఓఏ జిల్లా టాపర్గా, పి.ప్రియ 484/500 ఎంపిహెచ్ డబ్ల్యు తమ అత్యుత్త సామర్థ్య ఫలితాలతో శభాష్ అనిపించుకున్నారు. పాఠశాల స్థాయి నుండి కళాశాలకు చేరుకున్న విద్యార్థినులకు ఈ ఏడాది నుండి ప్రభుత్వం ఉచితంగా టెక్స్ట్ బుక్స్, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం ద్వారా ఉత్తమ ఫలితాల సాదించడంలో దోహదపడ్డాయి. అయితే ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి తల్లి తండ్రి గురువు అన్నీ తానై అధ్యాపకుల సహకారాన్ని అందిపుచ్చుకుని, విద్యార్థినులలో క్రమశిక్షణతో పాటు, విద్యార్థినీలు, అధ్యాపకుల మధ్యన సమన్వయం సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల సర్వత్రా ప్రశంసలు, అభినందనలు లభిస్తున్నాయి.

ఉత్తమ ఫలితాలు సాధించిన మరకాలకుప్పం సంజయ్ కృష్ణ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో వెదురుకుప్పం మండలం యనమలమంద గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మరకాల కుప్పం సుధాకర్ కుమారుడు ఎం.సంజయ్ కృష్ణ తిరుపతిలోని నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదువుతున్నారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో 1000 మార్కులకు గాను 945 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. పలువురు అభినందించారు.

పేదలపై భారాలు మోపుతున్న కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి

పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి
పెట్రోల్, డీజిలను జిఎస్టి పరిధిలోకి తేవాలి
సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: కేంద్ర ప్రభుత్వం అధికారానికి వచ్చి 11 సంవత్సరాల్లో డీజిల్ పెట్రోల్ ధరలను అనేకసార్లు పెంచడం జరిగింది పేదలు ఉపయోగించుకున్న గ్యాస్ సిలిండర్ పైన 50 రూపాయలు పెంచడం దాన్ని నిరసిస్తూ పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని కోరుతూ నగరి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం స్టాచ్ దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ బిజెపి అధికారం రాకముందు 60, రూపాయలలో ఉన్నటువంటి పెట్రోల్ డీజిల్ ధరలు బిజెపి ప్రభుత్వ అధికారానికి వచ్చిన తర్వాత ఈరోజు 110 రూపాయలు కు పెరగడం జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉచిత సిలిండర్లు ఇస్తామని ప్రకటిస్తూనే సిలిండర్ల ధరలను పెంచడానికి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి మాట్లాడుతూ పెంచిన ధరలు పూర్తిగా వినియోగదారులకు నష్టం జరగదని పూర్తిగా ఏజెన్సీలకే వర్తిస్తాయి అని చెప్పడాన్ని చూస్తే దేశ ప్రజలను మోసం చేయడం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇస్తామని చెప్పుతూనే కేంద్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం సిలిండర్ ధరలను పెంచడాని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించి పెట్రోల్ డీజిల్ ను జిఎస్టి పరిధిలోకి తేవాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పట్టణ కార్యదర్శి వేలన్, పార్టీ నాయకులు భాషా విజయకుమార్ ఏఐటియుసి నాయకులు శేఖర్ ఏసు లాజరు గోవింద రెడ్డి , మనీ జార్జ్ అయులు, రాజా హరి రఫీ రాజేష్ చంద్ర రెడ్డి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి 73 వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కోట: కోట మండలం నెల్లూరుపల్లి కొత్త పాలెం గ్రామానికి చెందిన షేక్.అఫ్రిన్ గత కొన్ని నెలలుగా కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ తిరుపతిలోని సిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. చికిత్సకు 10 లక్షల రూపాయల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో నిరుపేదలైన తల్లితండ్రులు దిక్కుతోచని స్థితిలో సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో కొత్తపాలెం గ్రామానికి చెందిన వై.ఎస్.ఆర్.సీ.పీ యువ నాయకుడు నేదురుమల్లి.హరీష్ చంద్రారెడ్డి,తన మిత్రులు సహకారంతో 73 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. అంతే కాకుండా త్వరలోనే మరో రెండులక్షల రూపాయలు ఆర్థికసాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి అఫ్రిన్ చికిత్సకు సాయం అందించాలని ఆయన కోరారు.

ఇంటర్ ఫలితాల్లో
విక్రమ్ జూనియర్ కాలేజ్ విజయదుంధుభి

విశాలాంధ్ర-నాయుడుపేట: శనివారం విడుదలైనటువంటి ఇంటర్మీడియట్ ఫలితాలలో నాయుడుపేట టౌన్ లో విక్రమ్ జూనియర్ కళాశాల అన్ని గ్రూపులలో టౌన్ ఫస్ట్ సాధించి ఘనవిజయం సాధించింది. ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ గ్రూపులో 988 మార్కులతో ఎం హేమంత్ కుమార్ టౌన్ ఫస్ట్ గా నిలిచాడు. బైపిసి గ్రూపులో ఏం దిలీప్ రెడ్డి 967 మార్కులతో టౌన్ ఫస్ట్, సీఈసీ గ్రూపులో ఎల్ సుష్మ 878 మార్కులతో టౌన్ ఫస్ట్‌గా నిలిచింది. ఎంఈసిలో షేక్ సమీర్ 923 మార్కులతో టౌన్ ఫస్ట్ గా నిలిచాడు. అంతేకాకుండా షేక్ హాఫీజ 972, ఎస్ ప్రశాంత్ 962, పి ముని శిరీష 958, పి.మనీషా 952, ఎం.బాలాజీ 950, ఎం కరిష్మా 949 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూపులో వి సాయి శివప్రియ 460 మొదటి స్థానంలో నిలవగా, కే మాన్య 459 మార్కులతో ద్వితీయ స్థానం నిలిచింది. వీరితోపాటు పి నిత్యశ్రీ 457, ఎన్ సుమంత్ 457, వి.ముని భావన 456 ,ఎస్ సంజన 453 ,షేక్ అక్సా ఫాతిమా 450 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో షేక్ సమీరా 419 మార్కులతో మొదటి స్థానంలో నిలవగా ఎం.నిషా 417 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. మొదటి సంవత్సరం సీఈసీ లో షేక్ అలియా 428 మార్కులతో మొదటి స్థానం ,టీ సుచిత్ర 419 మార్కులతో ద్వితీయ స్థానం వీరితోపాటు షేక్ మాలికి ఇలహీరా 400 మార్కులు, ఎం ఇ సి విభాగంలో షేక్ అబ్ కలీద్ 307 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల యాజమాన్యం నగదు బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జలదంకి విజయబాబు రెడ్డి, కళాశాల డైరెక్టర్లు కామిరెడ్డి సుబ్బారెడ్డి, ముత్యాల సంఘమిత్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో
శ్రీ వేము జూనియర్ కాలేజ్ ప్రభంజనం

విశాలాంధ్ర-నాయుడుపేట: రాష్ట్ర వ్యాప్తంగా శనివారం విడుదలైన జూనియర్ ఇంటర్ ఫలితాలలో నాయుడుపేట టౌన్‌లోని శ్రీ వేము జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ గ్రూపులో వి.శ్రీహసిని 465 మార్కులతో టౌన్ ఫస్ట్, మరో విద్యార్థిని కుసుమం వి. నేహా శ్రీ 465 మార్కులతో టౌన్ ఫస్ట్ వీరితోపాటు వి.శ్రీ హర్షిని 463 మార్కులు, బి.తేష్ణ శ్రీ 461, వై.కీర్తన 461, సిహెచ్. సుప్రియ 461, ఆర్. సిరి 460, టీ.ముని పుష్యంత్, అదేవిధంగా బైపీసీలో షేక్. రిజ 419 మార్కులు, ఎంఈసిలో టీ.ఐశ్వర్య 450 మార్కులు, సీఈసీ లో మునిగంగాధర్ 453 మార్కులు సాధించారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీ గ్రూపులో ఎం.జస్వంత్ 982, కే.శ్రావణ్ కుమార్ రెడ్డి, 982 కే.సాయి హాసిని 980, కే.తనిష్క 980 మార్కులు సాధించారు. ఇంటర్ సెకండియర్ బైపిసి గ్రూపులో కె.నందిత చౌదరి, 961, పి.తేజ చరణ్ 931, ఎం.శాంభవి 930 మార్కులు సాధించారు. సీనియర్ ఎంఈసిలో జి.అరుణ 795, ఎం.వర్షిత 784, పి.శివశంకర్ 765 మార్కులు సాధించారు. వీరికి కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి. శ్రీనివాసులు రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఎంజీఎం ప్రభంజనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ వారు శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంజీఎం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో ఎస్. సాయి ప్రణవి 988, బైపీసీ విభాగంలో ఎస్. బిందు వైష్ణవి 979, సీఈసీ విభాగంలో కె.లోహిత 958 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ లో ఎంపీసీ విభాగంలో ఏ.భావన 467, బైపీసీ విభాగంలో కె.జ్యోతి కుమార్ హాసిని ప్రియ 434, సీఈసీ విభాగంలో జి.కిషోర్ 490 మార్కులు సాధించారు. ఈ కళాశాలలో 95 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ విద్యార్థులను కళాశాల డైరెక్టరు గుద్లూరు మయూర్, ప్రిన్సిపాల్ వీఎస్ రత్నం, అధ్యాపకులు అభినందించారు.

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిధిలోని కలవ కొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో భక్తులకు సౌకర్యం కోసం షుమారు 7 లక్షల రూపాయల నిధులతో మహిళలకు మరియు పురుషులకు వేర్వేరుగా వాష్ రూములను రాజనేని శ్రీనివాసులు నాయుడు తమ రాజినేని ట్రస్టు నిధుల ద్వారా నిర్మాణం జరిపి పనులు పూర్తి చేయించి, ఆలయ నిర్మాత యరటపల్లి జానకి రామిరెడ్డి సమక్షంలో ఆలయ ఇవో ముసునూరు రవిక్రిష్ణకు అప్పగించారు. ట్రస్టు కార్యదర్శి రామయ్య నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, సభ్యులు ప్రజేంద్రరెడ్డి, బాబు, కలవకొండ గ్రామస్తులు చిరంజీవి, ఉడతా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ 60 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్లో 60 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల హెచ్ఎం గాయత్రి దేవి తెలిపారు. శనివారం వెలువడిన ఎంటర్ ద్వితీయ ప్రథమ పరీక్ష ఫలితాలలో ప్లస్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాల పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారని హెచ్ఎం కొనియాడారు. ఇందులో భాగంగా ద్వితీయ సంవత్సరం బి.మధుర మీనాక్షి బైపిసి 951, అలాగే సిఈసి విద్యార్థిని ఎం.రోహిత 841, అదేవిధంగా ప్రథమ సంవత్సరం బైపిసిలో కె.రిషిత 410, ఎం.లహరి 396 మార్కులు సాధించారు.

రాజనేని శీనన్నకు ఘనసన్మానం

విశాలాంధ్ర-చిల్లకూరు: రాజనేని శ్రీనివాసులునాయుడు తమ ట్రస్టు ద్వారా ఆలయంలో చేపట్టిన కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా, శీనన్నను మరియు ట్రస్టు సభ్యులను నరసింహ స్వామి ఆలయ సన్నిధిలో ఘనంగా సత్కరించారు.

టిడిపి నాయకుడి పై వైసీపీ నాయకుడు దాడి

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని చంద్రమాకుల పల్లి పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో గత కొద్దిరోజులు ముందట టిడిపి నాయకుడు రామకృష్ణ పై వైసీపీ నాయకులు వేట కొడవలితో దాడి చేసి ఆయనను హతమార్చిన సంఘటన జరిగిన కొద్ది రోజుల్లోనే మరల హత్యకాబడిన రామకృష్ణ సమీప బంధువు అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు హరినాథ్ పై కుమారుడు వెంకటేష్ పై వైసీపీ నాయకులు వేణుగోపాల్ వారి కుమారుడు. భరత్ ఇద్దరు కలిసి మరల రాడ్లతో దాడి చేయడం జరిగింది అక్కడే ఉన్న గ్రామస్తులు అడ్డుపడగా వైసీపీ నేతలు పారిపోవడం జరిగింది తీవ్ర గాయాలైన హరినాథ్ వెంకటేషును ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. వారి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు వారిని మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించాలని సూచించడం జరిగింది ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు టిడిపి నేతలు మాట్లాడుతూ మావారును హత్య చేయడానికి వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారని మాకు న్యాయం చేయాలని స్వయంగా మావారు పుంగనూరు పోలీస్ స్టేషన్కు వెళ్ళి పలమనేర్ డిఎస్పి కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు కానీ పోలీసులు మాకు రక్షణ కల్పించకపోవడంతో శనివారం రోజున పొలం దగ్గర ఉన్న మా వారిపై వైసీపీ నేతలు వేణుగోపాల్ భరత్ దాడి చేసి హతమార్చాలని చూసారన్నారు టిడిపి నేతలు పై దాడులు జరుగుతున్న పోలీసులు మాత్రం నిమ్మకు నీరొత్తినట్లు వైసిపి నేతలకు వంత పాడుతూ వారికి అండగాడు నిలవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా పోలీసులు మేల్కొని మా కుటుంబానికి ప్రాణరక్షణ కల్పించాలని వేడుకుంటున్నామన్నారు.

మ్యాంగో బోర్డు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-చంద్రగిరి: జిల్లాలో మ్యాంగో బోర్డు ఏర్పాటు చేసి మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెదెపా రైతు నాయకుడు దేవినేని ప్రభాకర్ నాయుడు డిమాండ్ చేశారు. మండలంలో రైతులు 3,350 ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నారని ఒక ఏడాది ధర గిట్టుబాటు లేకపోవడం, మరో ఏడాది పంట దిగుబడి రాకపోవటంతో రైతులు అష్ట కష్టాలకు ఓర్చి సాగు చేస్తున్న మామిడి రైతులు పంటలో నష్టాలు చవి చూస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మండల ఉద్యాన అధికారులు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందించి సూచనలు ఇస్తున్నప్పటికీ ఈ ఏడాది టేబుల్ రకాలైన బేనిష, మల్లిక, పసందు పంట సరిగ్గా రాలేదని కాస్తో, కూస్తో వచ్చిన బెంగళూరు, నీలం రకాల కాయలు గురువారం వీచిన విపరీతమైన గాలులతో కాయలు కింద రాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. ఒక్క కల్ రోడ్ పల్లి పంచాయతీ మిట్టూరుకు చెందిన తన 4 ఎకరాల మామిడి తోటలో సుమారు రెండు టన్నుల కాయలు నేలపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాంగో బోర్డు ఏర్పాటు ద్వారా అనేక ప్రయోజనాలు: ఉద్యాన శాఖ అధికారిణి ఎస్.శైలజ.మామిడి బోర్డు ఏర్పాటు ద్వారా మామిడి రైతులు, పరిశ్రమ మరియు వినియోగదారులకు అనేక ప్రయోజనాలను అందించగలదు. మామిడి బోర్డు రైతులకు కనీస మద్దతు ధరలు మరియు ప్రతికూల వాతావరణ పరిస్థితుల సమయంలో సహాయ కార్యక్రమాల వంటి అంశాల్లో సహాయం అందించగలదు. బోర్డు కనీస ధరలను స్థిరపరచి అమలు చేయగలదు, దీని ద్వారా రైతులు తగిన పారితోషికం పొందేలా చేయొచ్చు. మారుతున్న వాతావరణం లేదా ఇతర సమస్యల కారణంగా నష్టపోయిన రైతులకు బోర్డు ఆర్థిక సహాయం అందించగలదు. ఇలా మ్యాంగో బోర్డు ద్వారా రైతులకు వ్యాపారస్తులకు వినియోగదారులకు అనేక సౌకర్యాలు, ప్రయోజనాలు ఉంటాయని మండల ఉద్యాన అధికారి పేర్కొన్నారు. మామిడి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో మ్యాంగో బోర్డులు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తన పై అధికారుల ద్వారా సమాచారం అందిందని ఆమె పేర్కొన్నారు.

ఎగువ గూళూరు యంపిపి స్కూల్ విలీనం ఆపాలి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండలం, ఎగువ గూళూరు యం.పి.పి స్కూలు గత డెభై మూడు సంవత్సరాలుగా వున్నది. ఐతే సిరుగురాజు పాలెం పంచాయతీలోని దిగువ గూళూరు యం.పి.పి స్కూల్లో విలీనం చేయాలని అధికారులు నివేదికను తయారుచేసినారు. ఈ విషయమై ఎగువ గూళూరు దళితులు పుత్తూరు యం.ఈ.ఓ బి.తిరుమల రాజు వినతి పత్రం ఇచ్చి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎగువ గూళూరు దళిత వాడలోని యం.పి.పి స్కూళ్లు ఉండాలని, గత డెభైమూడు సంవత్సరాలుగా వున్నదని, ఆ స్కూల్లో అన్ని సదుపాయాలు కలిగి ఉందని, పిల్లలు ఇక్కడనే చదువుకుంటారని స్కూల్ పిల్లల సంఖ్య కూడా పెంచుకుంటం అని గ్రామ దళితులు తెలియజేసినారు. యం.ఈ.ఓ బి.తిరుమల రాజు స్పందించి, స్కూల్లో పిల్లల సంఖ్య పెంచుకోవాలని, విలీనం చేయము అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య స్కూల్ చైర్మన్ టి.జాన్సి, వైస్ చైర్మన్ వి.నీలవేణి, బి.విద్య, గ్రామస్తులు కె.సరస్వతి, లక్ష్మి, పి.అంభిక, టి.మోహన్ బాబు, కొల్లపూరి, వై.గోపి, వై.బాను చంద్ర, వి.లవ కుమార్, వై.తేజ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో మల్లం సివిఎస్ఆర్ జూనియర్ కాలేజ్ ప్రభంజనం

విశాలాంధ్ర-తిరుపతి: చిట్టమూరు మండలంలోని మల్లంలో ఉన్న సివిఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో మొదటి ర్యాంకులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవడంపై కళాశాల కరస్పాండెంట్ చిల్లకూరు చంద్రశేఖర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ కామిరెడ్డి అమరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ బాబు మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో మొదటి సంవత్సరం జూనియర్ ఫస్ట్ ఇయర్ 112 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 110 మంది ఉత్తీర్ణులై 98 శాతం సాధించినట్లు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలలో 96 మంది హాజరై 96 మంది ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలను సాధించినట్లు సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూప్ నందు 983 మార్కులు సాధించి వై నితీష్ రాజు మండల ఫస్టు రాగా ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ నందు మణికంఠ 462 మార్కులు సాధించి మండల ఫస్ట్ గా నిలిచారు. కళాశాలలో 24 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించినట్లు ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ నుండి కే సూర్య తేజ 977 మార్కులు బైపిసి నుండి విహారిక 948, దినేష్ కార్తీక్ 927, సీఈసీ నుండి కే నాగచైతన్య 851 మార్కులు సాధించినట్లు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ నుండి నికిత 451, స్వాతి బైపీసీ నుండి 392, గీతిక 377 మార్కులు వినయ్ సీఈసీ గ్రూపు నుండి 398 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచారు విద్యార్థులు ఇంత ఘనవిజయాన్ని సాధించడానికి కారకులైన అధ్యాపకులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు రానున్న రోజులలో ఇంకా ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించేందుకు తమ వంతు కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ బాబు తెలిపారు.

నేటి నుండి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి గ్రామంలో వెలిసిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం సోమవారం మంగళవారం మూడు రోజులు నిర్వహించే లక్ష కుంకుమార్చన మహోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. 13వ తేదీ ఆదివారం పూర్ణిమ రోజున ఉదయం 7.00 గం.లుకు గణపతి పూజ, కలశస్థాపనలతో మొదలై 15వ తేదీ మంగళవారం వరకు త్రాహ్నిక దీక్ష విధానముగా 3 రోజులు లక్ష కుంకుమార్చన కార్యక్రమం వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మొక్కల చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొను భక్తులు 516 రుసుం చెల్లించి బృహత్తర ఉత్సవంలో పాల్గొనవచ్చారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు పసుపు కుంకుమ, పసుపు ధారము, గాజులు, జాకెట్లు, శ్రీ లక్ష్మీదేవి ఫోటో, ప్రసాదం, వితరణ చేయనున్నట్లు ఎంసిఆర్ తెలిపారు. లక్ష కుంకుమార్చన అనంతరం సాయంత్రం ఏడు గంటలకు అమ్మవారి ఊంజల్ సేవ జరుగుతుందని పేర్కొన్నారు.

'శ్రీ ముని నారాయణ'కి స్టేట్ సెకండ్ ర్యాంక్

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలోని చీలంపల్లి సమీపంలో ఉన్న శ్రీ మునినారాయణ జూనియర్ కళాశాల నందు చదువుతున్న వీ.కళ్యాణి ఎంపీసీ స్టేట్ సెకండ్ ర్యాంకు వచ్చినట్లు ఆ సంస్థ నిర్వాహకులు వి.మహేష్ తెలియజేశారు. మొత్తం 11 మందికి ర్యాంకులు రావడం జరిగింది. జూనియర్ ఎంపీసీ నందు 470 మార్కులకు గాను కళ్యాణి 465, చందన 462, వెన్నెల 461, వద్దుశ్రీ 460, ప్రవల్లిక 460 మార్కులు సాధించగా, బైపిసి నందు 440 మార్కులకు గాను హరిప్రియ 429, శిరీష 426, వాణిశ్రీ 425 మార్కులు సాధించారు. సీఈసీ గ్రూప్ నందు 500 మార్కులకు గాను మౌనిష 474 మార్కులు సాధించడం జరిగింది. సీనియర్ ఇంటర్లో వెయ్యి మార్కులకు గాను ఎంపీసీలో హారిక 982 మార్కులు, చైతన్య 980 మార్కులు, సాధించారు. అదేవిధంగా బైపిసి నందు గానవి 980, హర్షిని 978 మార్కులు సాధించారు. ఎంఇసి నందు శ్రీదేవి 948 మార్కులు సాధించారని ఐకాన్ బ్యాచ్ సీఈవో సుమంత్ తెలియజేశారు.

తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు కలిసిన పలువురు జనసేన నాయకులు

విశాలాంధ్ర-సత్యవేడు: తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులను సత్యవేడు నియోజకవర్గానికి చెందిన పలువురు జనసేన నాయకులు కలిశారు. శనివారం తిరుపతి జనసేన పార్టీ కార్యాలయంలో సత్యవేడు జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ ఆధ్వర్యంలో జనసేన నాయకులు పలువురు తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు కలిసి సమస్యలను వివరించారు. పార్టీ బలోపేతం నామినేటెడ్ పదవుల భర్తీ చేయడం, కార్యకర్తల సమస్యలను ఆయనకు వివరించారు. సమస్యలను పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు హామీ ఇచ్చారు. అనంతరం శ్రీకొణిదల పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనో విచ్ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని తిరుపతి అలిపిరి శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు, పిఆర్ బాలాజీ, విజయ్ కుమార్, ఠాగూర్, సుబ్రమణ్యం, రమేష్, కన్నయ్య, రూప్ కుమార్, బాబి తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



విశాలాంధ్ర-గూడూరు: రైలు ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన గూడూరు రైల్వే స్టేషన్లో శనివారం చోటుచేసుకుంది. గూడూరు రైల్వే పోలీసుల కథనం మేరకు గూడూరు రైల్వే స్టేషన్లో రైలు పట్టాలు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని బెంగళూరు నుండి గౌహతి వెళ్తున్న ఎక్స్ప్రెస్ రైలు ఢీ కొట్టడం జరిగిందన్నారు. దీంతో వ్యక్తిని చికిత్స కొరకు 108 ద్వారా గూడూరు ప్రాంతీయ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు.

బాత్రూం రేకుల పైన నుండి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని వీరపల్లి పంచాయతీ సుద్దగుండ్లపల్లి గ్రామములో లక్ష్మన్న కుమారుడు కృష్ణప్ప (57) అతను వారి బాత్ రూమ్ పైన రేకులు గాలికి ఎగిరిపోతున్నందున శుక్రవారం రాత్రి 11.30 గంటలకు గోడపైకి ఎక్కి రేకుల పైన రాళ్ళు పెడుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తల వెనుక బలమైన రక్తగాయము కలిగి, చికిత్స నిమిత్తము పలమనేరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ అదే రాత్రి 2.00 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందాడు అతని భార్య గంగాదేవి ఇచ్చిన ఫిర్యాదుపై పెద్దపంజాణి ఏఎస్ఐ చంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయ నగర్ కాలనీలో సీతా రామ కళ్యాణ వైభోగం, అన్న వితరణ

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి మున్సిపాలిటీ లోని ఉపాధ్యాయ కాలని లో శ్రీరామ మందిరం లో శ్రీరామ నవమి వేడు కలలో సీతారామ కళ్యాణ వైభవంగా జరిగింది భక్తులు స్వామి వారి కళ్యాణోత్సవాన్ని నేత్రానందంగా దర్శించుకొన్నారు. మధ్యాహ్నం 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆదివారం పట్టాభి షేకం, సోమవారం వసంతోత్సవం సాయంత్రం దేవుని ఊరేగింపు జరుగునని ఆలయ నిర్వాహకులు 9వ వార్డు కౌన్సిలర్ కళ్యాణి, కుంచు చెంచు కిష్టయ్య, రాజారెడ్డి తెలియజేశారు.

క్రికెట్ పోటీల టీ షర్టులు ఆవిష్కరణ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల టీ షర్టులను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విడుదల చేశారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల టీషర్టును ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తారని ఈ క్రమంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ కేవలం ఒక వర్గానికే కాదని అందరికీ గొప్ప వ్యక్తి అని ఆయన కల్పించిన హక్కుల వల్లే నేడు ఈ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, వెంకటేష్, ప్రనూష్, ఇంద్ర వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత రోబోటిక్ ఆర్మ్ అసిస్టెడ్ మోకాలు మరియు హిప్ రీప్లేసిమెంట్ స్క్రీనింగ్ క్యాంపు

విశాలాంధ్ర-తిరుపతి: అమర ఆసుపత్రి నందు ఈ నెల 14వ తేదీన రోబోటిక్ డే ఆఫర్ నిర్వహిస్తున్నామని ఆసందర్భంగా ఉచిత రోబోటిక్ ఆర్మ్ అసిస్టెడ్ మోకాలు మరియు హిప్ రీప్లేసిమెంట్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తామని విశ్రాంత ఉద్యోగులు అమర లో నిర్వహించే ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని అమర ఆసుపత్రి ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ తిరుమలేశ్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక యల్ఐసి రోడ్‌లోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయ భవనం లో సంఘం నెలవారి సమావేశం సంఘం అధ్యక్షులు కె.ఆర్. శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అమర ఆసుపత్రి నుంచి ఎముకలు, కీళ్ళకు సంబంధించిన ఆర్థోపెడిక్ డాక్టర్లు పాల్గొని మోకాళ్ల కీళ్ల అరుగుదల నొప్పులు సంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. మోకాళ్ల నొప్పుల తో బాధపడే వారు,మోకాళ్ల మార్పిడి చేసుకోదలచే వారు ఈ నెల 14వ తేదీన అమరలో ఉచితంగా రోబోటిక్ సహాయంతో నిర్వహించే వైద్య శిబిరంలో పరీక్షలు చేసుకోవాలని డాక్టర్ తిరుమలేశ్ సూచించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కోశాధికారి టి. సిద్ధయ్య, జాయింట్ సెక్రెటరీ టీ.వి. రమణ, టి.గోపాల్, సంఘం కార్యవర్గ సభ్యులు అల్లాభక్ష, కృష్ణ మూర్తి, టి.జయలక్ష్మి, మెహరున్నిబీ, భాగ్యలక్ష్మి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

వాసవీ మాత స్థలాన్ని ఆక్రమించొద్దు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు సత్రపు వీధిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానానికి విరాళంగా ఇచ్చిన స్థలం లో కొంతమంది గ్రావెల్ రోడ్డు వేయగా దేవస్థాన కమిటీ సభ్యులు మరియు ఆర్యవైశ్యులు వేసిన రోడ్డును తొలగించే ఏర్పాట్లు చేశారు. గూడూరు పట్టణంలోని సత్రపు వీధిలో పట్టణానికి చెందిన మొగుళ్ళురు రామస్వామి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానానికి విరాళంగా 75 సెంట్లు భూమిని 25 సంవత్సరాల క్రిందట ఇచ్చారు. ఈ స్థలం ఖాళీగా ఉంది. ఇటీవల ఈ స్థలంలో కొంతమంది మట్టి రోడ్డు వేయగా ఈ సమాచారాన్ని తెలుసుకున్న దేవస్థాన కమిటీ సభ్యులు మరియు ఆర్యవైశ్యులు స్థలం వద్దకు చేరుకొని వేసిన రోడ్డును తొలగించే ఏర్పాట్లు చేశారు దేవస్థాన కమిటీ గౌరవాధ్యక్షులు సోమిశెట్టి చెంచురామయ్య మాట్లాడుతూ అమ్మవారికి ఘనంగా ఇచ్చిన ఈ భూమిలో కొంతమంది రోడ్డు వేస్తుండగా దాన్ని నిలుపుదల చేయించామని అమ్మవారి స్థలాన్ని ఎవరు ఆక్రమణలకు గురి చేయవద్దని అందరూ సహకరించాలని కోరారు. ఈ పరిశీలనలో కోట రామారావు, సురేష్, పాదర్తి ప్రసాద్, ఎస్.ఎల్.ఎన్ బాబు, సుబ్బారావు, బద్రి తదితరులు పాల్గొన్నారు

వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓబుళరెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం రామాపురంకు చెందిన ఓబుళరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినాయకత్వం నియామక ఉత్తర్వులను జారీ చేసింది. ఎస్వీ యూనివర్సిటీలో పీజీ,పీహెచ్.డీ పూర్తి చేసిన ఓబులరెడ్డి, సుదీర్ఘకాలం విద్యార్థి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. గతంలో ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ ను వీడిన తర్వాత,వైఎస్సార్ విద్యార్థి సంఘంలో ఓబుళ రెడ్డి చురుకుగా వ్యవహరించారు. సమైక్యాంధ్ర ఉద్యమం ప్రత్యేక హోదాపై ఉద్యమం వంటి పలు ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓబుళ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఓబుళ రెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు, విద్యార్థులకు, యువతకు, మహిళలకు, ఎన్నో సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు అందజేశారని కొనియాడారు. రాబోయే రోజుల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎంగా గెలిపించేందుకు విద్యార్థులు, యువతను ఏకతాటిపైకి తీసుకొచ్చి కృషి చేస్తామని తెలిపారు. తన నియామకానికి తోడ్పడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల సమన్వయకర్త,వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డికి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి, ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి పరమ భక్తుడైన శ్రీ భక్త కనకదాస విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గడిచిన కొన్ని సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు సంఘం నాయకులు వినతులు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుపతి శాసన సభ్యునిగా ఎన్నికైన ఆరణి శ్రీనివాసులుకి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితకు కురుబ సంఘం నాయకులు వినతులు ఇచ్చారు. ఈ క్రమంలో తిరుపతి నగర పరిధిలోని బస్టాండ్ కూడలి (పూర్ణకుంభం సర్కిల్) వద్ద శ్రీ భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా విగ్రహ స్థాపన కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రంలో శ్రీ భక్త కనకదాస విగ్రహ ఏర్పాటు కు పూజ చేయడం చాలా సంతోషదాయకమన్నారు. భక్త కనకదాస భక్తి భావాలను, అనేక రచనలను, గేయాలను రచించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తన గాత్రంతో పాటలు, పద్యాలతో ఊరూరు తిరిగి ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలను పోగొట్టే విధంగా కళాత్మక గానాలను ఆలపించారన్నారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును విగ్రహ సాధన కమిటీ సభ్యులు కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు, తిరుమల తిరుపతి కురుబ సంఘం అధ్యక్షులు మంగిరి రెడ్డప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో తిరుమల తిరుపతి కురుబ సంఘం నాయకులు గుండ్లూరు శ్రీనివాసులు, రెడ్డి కుమార్ గౌడ్, రిటైర్డ్ డిఎస్పి పోతప్ప, రమణ, రఘురామ్, వెంకటప్ప, శ్యామంతుల రమణ, శంకరయ్య, హరినాథ్, మద్దిగిరి నాగ సుబ్బయ్య, చెర్లోపల్లి మల్లయ్య, రెడ్డిశేఖర్, డి.పోతయ్య, ఆవుల రవీంద్ర, పోతాని సుధాకర్, ఆవుల మల్లికార్జున, టి.రవీంద్ర, బి.శ్రీనివాసులు, రామాంజులు, బిల్లా మహేంద్ర, విగ్రహ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం సూచనల మేరకు మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో తిరుపతిలోని ఎంఆర్ పల్లి, ఉల్లిపట్టెడలోని రామాలయంలో శనివారం శ్రీరామనవమి వేడుకలు 200 మంది మహిళలతో వేద పండితుల మంత్రాలతో, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు మాట్లాడుతూ ఉన్నత విలువలకు సకల శుభాలకు రామ నామము మంచి మార్గమని తెలిపారు. మానవుడు ఎలా ఉండాలి, బంధాలను ఎలా గౌరవించాలి, కాపాడుకోవాలని ఆచరించి చూపించిన గొప్ప దార్శనికుడు శ్రీ రామచంద్రుడని కొనియాడారు. ఈ రోజున పానకం, వడపప్పు ఇవ్వడం ఆనవాయితీ ఎందుకంటే వేసవికాలంలో ప్రసాద రూపంలో సేవించడం వల్ల మనసుల ఆరోగ్యం ఆయుష్షు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. శ్రీరాముడు తండ్రి ఆశయాలను, కోరికలను మన్నించి అడవికి వెళ్లిన మానవతా మూర్తి అని కొనియాడారు.అవలంబించిన విధానాలు, మాటకు విలువలు ఇవ్వడం,శక్తి ఉన్న వినమ్రం గా ఉండడం,వేసే అడుగులలో మంచిని గ్రహించడమే రామాయణం పరమార్థమన్నారు. రామాయణాన్ని ఉచ్చరించేటప్పుడు 'రా'అనగానే మన నోరు తెరుచుకొని లోపల పాపాలన్నీ బయటకు వచ్చి ఆ నామం యొక్క అగ్నిజ్వాలాలలో పడి దహించిపోయి 'మ' అనే అక్షరం ఉచ్చరిస్తే మన పెదవులు మూసుకుంటాయి కాబట్టి బయట మనకు కనిపించే ఆ పాపాలు లోనికి ప్రవేశించలేవు. అందువల్లే మానవులకు 'రామనామ స్మరణ' మిక్కిలి జ్ఞానాన్ని జన్మ రాహిత్యాన్ని కలిగిస్తుంది అని తెలిపారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ రోహిణి మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలకు వరం లాంటిదని తెలిపారు. మీరెప్పుడైనా ఎక్కడైనా ఆపదలో ఉన్నప్పుడు ఈ యాప్ రక్షణ కవచంలా ఉంటుంది అని తెలిపారు. మీకు స్కూలు, కాలేజీ, యూనివర్సిటీ, ఆర్టీసీ ప్రాంగణాలలో ఈవ్టీజింగ్ వచ్చినప్పుడు మా దృష్టికి తీసుకొస్తే వారికి కౌన్సెలింగ్ ఇచి సహాయం చేయగలమని తెలిపారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు, చేతి కర్రలు, భర్తలు కోల్పోయిన సంఘ సభ్యులకు ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా నలుగురికి 1,20,000 రూపాయలు క్లెయిమ్ అందించారు. చిన్నపిల్లలతో భరతనాట్యం వేయడం చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళలకు ప్రసాదాలతో పాటు బొందారపు కిట్టు అందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వాణి, కవిత, కరుణాకర్, లావణ్య, సుజాత, నాగభూషణ, సాయి శ్యామల, తదితర మహిళలు పాల్గొన్నారు.

గూడూరులో ఆక్రమణలు తొలగించండి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలో రోజు రోజుకి ఆక్రమణలు పెరిగిపోతున్నాయని, పురపాలక కమిషనర్ స్పందించి ఆక్రమణలు తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పంటా శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గూడూరు పట్టణంలోని పురపాలక కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు కి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గూడూరు పట్టణంలోని హై స్కూల్ రోడ్డు నందు పురపాలక అధికారులు ఒక అంగడిని తొలగించడం జరిగిందన్నారు. ఇప్పటికే గూడూరు పట్టణం లోని పలు ప్రాంతాలలో ప్రభుత్వ భూములు, రోడ్లు, ఆక్రమణలకు గురై ఉన్నాయన్నారు. అదేవిధంగా గూడూరు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో సర్వే చేయించి ఆక్రమణలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమయ్య, సుబ్బరాజు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

విశాలాంధ్ర -తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి ఆలయం వెనుక వైపు గల వసంతోత్సవ మండపంలో గత మూడురోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన సాలకట్ల వసంతోత్సవాలు శనివారం కన్నులపండుగగా ముగిశాయి. తొలిరోజు, రెండవరోజు శ్రీ మల యప్పస్వామివారు తన ఉభయదేవేరులతో కలిసి వసంతోత్సవం లో పాల్గొనగా చివరిరోజున శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పతో బాటుగా శ్రీ సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వా మివారు, శ్రీరుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు వసంతోత్సవ సేవలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమం ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఒకే వేదికపై సమస్త మూలవరులను దర్శించిన భక్తులు తన్మయత్వంతో పులకించారు. అదేవిధంగా ప్రతినెలా పౌర్ణమినాడు తిరుమలలో నిర్వహించే గరుడుసేవను వార్షిక వసంతోత్సవాల కారణంగా టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయంలో

ముగ్గురు ఉద్యోగులకు మెమో

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి చెందిన ముగ్గురు ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి శనివారం మెమో జారీ చేశారు. ఇందులో ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, రికార్డు అసిస్టెంటు దుర్గాప్రసాద్, వేదపండితుడు విశ్వనాథ్ శర్మ ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా శుక్రవారం ఓ ప్రైవేటు వ్యక్తికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసినందుకు ఈ మెమో ఇచ్చారు. ఈ ముగ్గురు ఉద్యోగులు మూడు రోజుల లోపు మెమోకు సమాధానం ఇవ్వాలని లేదంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఈవో బాపిరెడ్డి పేర్కొన్నారు.

జనసేనానిని విమర్శిస్తే రోడ్డుపై తిరగలేవు

- కరుణాకర్ రెడ్డికి ఎమ్మెల్యే ఆరణి హెచ్చరిక

విశాలాంధ్ర-తిరుపతి : ఎస్వీ గోశాలలో నూరు ఆవులు చనిపోయా యని మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. గత మూడు నెలల్లో వివిధ రకాల అనారోగ్యాల కారణంగా 40 ఆవులు మృతి చెందాయని ఆయన చెప్పారు. శనివారం మధ్యాహ్నం తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఎస్వీ గోశాలలో 260మంది ఉద్యోగులు గోవుల సంరక్షణ చూసుకుంటున్నారని ఆయన తెలిపారు. శ్రీవారికి ఎంతో ప్రీతిపాత్రమైన గోవుల సంరక్షణను టిటిడి, ఎన్డీఏ ప్రభుత్వం భాద్యతతో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎక్కడో చనిపోయిన ఆవుల ఫోటోలను మార్ఫింగ్ చేసి గోశాలలో చనిపోయాని కరుణాకర్ రెడ్డి ఆరోపణలు చేశారని ఆయన తెలిపారు. గోవుల మృతిపై అసత్యాలు ప్రచారం చేసిన కరుణాకర్ రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. మతాన్ని దాచి పెట్టి రెండుసార్లు టిటిడి ఛైర్మన్ గా వ్యవహరించిన కరుణాకర్ రెడ్డికి హిందూ మతం గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు. అభినయ్ రెడ్డి కూడా కరెంట్ చార్జీల పెంపుపై అసత్యాలతో డ్రామా వేస్తే కేసు పెట్టామని ఆయన గుర్తు చేశారు. కూతురు పెళ్ళి క్రిష్టియన్ సాంప్రదాయంలో నిర్వహించిన కరుణాకర్ రెడ్డికి సనాతన ధర్మం గురించి మాట్లాడే అర్హత ఉందా అంటూ ఆయన ప్రశ్నించారు. పవనానంద స్వామి అంటూ జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వ్యంగ విమర్శలు ఇంకోసారి కరుణాకర్ రెడ్డి చేస్తే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసైనికులు ఆయనను తిరగనివ్వరని హెచ్చరించారు. ప్రజలు ఎక్కడ ఓడిస్తారో అని కొడుకుని గత ఎన్నికల్లో నిలబెట్టినా ప్రజలు ఛీత్కరించినా ఇంకా కరుణాకర్ రెడ్డి బుద్ధి తెచ్చుకోలేదని ఆయన అన్నారు. టిటిడి ప్రక్షాళన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టిందని అన్నప్రసాదాలను నాణ్యతతో అందిస్తున్నదని ఆయన చెప్పారు. కరుణాకర్ రెడ్డి రెండుసార్లు టిటిడి ఛైర్మన్ గా చేసినా అన్నప్రసాదాలను నాసిరకంగా అందించారని ఆయన విమర్శించారు. అన్నప్రసాదాలను కరుణాకర్ రెడ్డికి త్వరలో పంపుతామని తిని బాగున్నాయో లేదో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు రాజా రెడ్డి, మహేష్ యాదవ్, బాబ్జీ, జీవకోన సుధాకర్, పొటుకూరి ఆనంద్, రాజేష్ ఆచ్చారి, సానె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మీడియాకు సంకెళ్ళు

విశాలాంధ్ర-తిరుపతి: సాక్షి ఎడిటర్ ధనంజయ రెడ్డి, ఆరుగురు జర్నలిస్టులపై పెట్టిన అక్రమ క్రిమినల్ కేసులు ఎత్తివేయాలని తిరుపతి గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.ప్రసాద్, జిల్లా కార్యదర్శి పి.నరేంద్ర, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మబ్బు నారాయణరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలయ్య, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే గిరిబాబు, తిరుపతి ప్రెస్ క్లబ్ కార్యదర్శి బాలు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం ప్రజా వేదిక రద్దు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ప్రతి సోమవారం తిరుపతి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్, రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ఈ నెల 14న సోమవారం డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భముగా ప్రభుత్వ సెలవు దినం కారణంగా ఉండదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా కేంద్రానికి, రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాలకు ఈ సోమవారం అర్జీలతో రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : వైజాగ్ కు చెందిన మైత్రి ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ శ్రీనివాస రావు శనివారం శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.

శివయ్య సేవలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమారస్వామి యాదవ్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: దక్షిణ కాశి శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో కుటుంబ సభ్యులతో విచ్చేసి స్వామి అమ్మవాలను దర్శించుకున్న సాంకేతిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్ స్వామి యాదవ్ కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారికి దక్షిణ గోపురం వద్ద శ్రీకాళహస్తి సాంకేతిక వర్కింగ్ అధికారి వెంకీపురంవేణు, సిబ్బంది స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద వేద పండితుల ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బాలయ్య, గిరీష్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.